క్లుప్తంగా

శాస్త్రోక్తంగా నాగశిలల ప్రతిష్ఠ


పూజల్లో పాల్గొన్న చైర్మన్ శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని సన్నిధివీధిలో శుక్రవారం బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నాగశిలలను శాస్త్రోక్తంగా పునఃప్రతిష్ఠించారు. సింగరాజు ప్రకాశం శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ సన్నిధివీధిలో ట్రాఫిక్ దృష్ట్యా 50 అడుగుల రోడ్డును విస్తరించినట్లు తెలిపారు. అందులో భాగంగా తొలగించిన పురాతన నాగశిలలను పునః ప్రతిష్ఠించినట్లు తెలిపారు. పండితులు సింగ రాజు బాలసుబ్రహ్మణ్యంశాస్త్రి, దర్బా తులసీరాం, పూని సుబ్రహ్మణ్యం, మహేష్‌శర్మ, శిరోభూషణం, సునీల్‌శర్మ పాల్గొన్నారు.

తిరువణ్ణామలైకు బస్సు సౌకర్యం

శ్రీకాళహస్తి: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో నుంచి తిరువణ్ణామలైకు ఈనెల 26న ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజరు రాజవర్ధన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో నుంచి 26వ తేదీ ఉదయం 5.30, 6, 9.30, 9.45గంటలకు ఎక్స్‌ప్రెస్ బస్సులు, అదే విధంగా 6.30గంటలకు అల్ట్రాడీలెక్స్ బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. చార్జీ అల్ట్రా డీలక్‌లో రూ.425, ఎక్స్‌ప్రెస్ బస్సులో రూ.350 అని తెలిపారు. ఓపీఆర్‌ఎస్ రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 73828 80178, 73828 80239, 73828 75642ను సంప్రదించవచ్చని తెలిపారు.

ప్లేట్లు, గ్లాసుల పంపిణీ



ఏర్పేడు: మండలంలోని పాగాలి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ 35 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు ఎంఈఓ ప్రేమలత చేతుల మీదుగా వితరణగా అందజేశారు. సీఆర్పీ సురేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ నాయకులు


సుబ్బరామనాయుడుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

తొట్టంబేడు (శ్రీకాళహస్తి) : శ్రీకాళహస్తి మండలం కమ్మకొత్తూరులో శుక్రవారం టీడీపీ నాయకులు పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన కొరపాటి సుబ్బరామనాయుడు, మరికొందరు మాట్లాడుతూ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నియోజక అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై తాము వైఎస్సార్ సీపీలో చేరినట్లు తెలిపారు. వారికి కండువా కప్పి స్థానిక నాయకులు పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజు, దేవి, నరేంద్ర నాయుడు, వెంకటేశులు నాయుడు, సుధాకర్, హరేరాం, ప్రసాద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

26న సత్యవేడులో ఏఐటీయూసీ సమావేశం

వరదయ్యపాళెం: ఈనెల 26న సత్యవేడులో జరిగే ఏఐటీయూసీ నియోజకవర్గ స్థాయి మహాసభను విజయవంతం చేయాలని నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యదర్శి తరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆటకార్మికులు, హమాలీలు, ఆశావర్కర్లు, గ్రీన్ అంబాసిడర్లు, భవన నిర్మాణ కార్మికులు ఈ సభలో పాల్గొనాలని కోరారు.

కారును ఢీకొన్న పాల ట్యాంకర్

- ఇద్దరు మహిళలకు గాయాలు

వరదయ్యపాళెం: మండలంలోని తడ–శ్రీకాళహస్తి ప్రధాన రోడ్డు మార్గంలో ఎదురుగా వస్తున్న కారును పాల ట్యాంకర్ ఢీకొంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు గాయపడ్డారు. ఎస్‌ఐ నాగార్జునరెడ్డి కథనం మేరకు .. శ్రీకాళహస్తి మండలానికి చెందిన పెంచలమ్మ, సిద్ధమ్మ కారులో వ్యక్తిగత పనులు నిమిత్తం శుక్రవారం చెన్నైకు వెళ్లి తిరిగి వస్తున్నారు. శ్రీకాళహస్తి–తడ ప్రధాన రోడ్డు మార్గంలోని కదూరు దళితవాడ మలుపు వద్ద కారును ఎదురుగా వస్తున్న పాల ట్యాంకర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో పెంచలమ్మ, సిద్ధమ్మకు గాయాలయ్యాయి. ట్యాంకర్ మరమ్మతులకు గురికావడంతో అదుపు తప్పి కారును ఢీకొన్నట్లు స్థానికులు చెబుతున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 ద్వారా శ్రీకాళహస్తికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నాగార్జునరెడ్డి తెలిపారు.

సంక్షేమ సారథికి మద్దతునిద్దాం


నాగలాపురం : మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం


వరదయ్యపాళెం: బోర్డు ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు,


జీఎన్‌కండ్రిగ: పథకాల బోర్డు ఆవిష్కరణ

నాగలాపురం: రానున్న ఎన్నికల్లో సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి దీవించాలని ప్రజలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. శుక్రవారం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు అధ్యక్షతన పంచాయతీ ఆవరణలోని సచివాలయం–3లో రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి అనేక పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని తెలిపారు. పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.లక్షల్లో లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. ఒక్క నాగలాపురం మండలంలోనే ఈ నాలుగేళ్లలో రూ.250 కోట్లు నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. అనంతరం సంక్షేమ లబ్ధి వివరాలు తెలిపే బోర్డును ప్రారంభించారు. ప్రధాన కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. డిప్యూటీ సీఈఓ, డీఎల్‌డీఓ ఆదిశేషారెడ్డి, సర్పంచ్ సుధ, రైతు సంఘ అధ్యక్షుడు చిన్నదొరై, ఉప సర్పంచ్ సునీత, ఎంపీపీ సింధూ శ్యామ్, వైస్ ఎంపీపీ కుమారి, ఎంపీడీఓ పీకేఎం బాబు, పంచాయతీ కార్యదర్శి నాగరత్నమ్మ, వీఆర్వో నాగభూషణం, నాయకులు ముత్తు, దేశప్పన్, దేశన్, కులశేఖర్ రెడ్డి, ఉదయ కుమార్, మహేష్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే సీఎం జగన్ అజెండా

వరదయ్యపాళెం: పేదల అభ్యున్నతే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన అజెండా అని, ఈ నాలుగున్నరేళ్ల పేదల ఆర్థికాభివృద్ధిపైనే దృష్టి సారించారని మండల జేసీఎస్ కన్వీనర్ చిన్నా అన్నారు. మండలంలోని కాంబాకం సచివాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో అభివృద్ధి పనులు, సంక్షేమ నిధులకు సంబంధించి ఖర్చు చేసిన ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దీప, పలువురు మాట్లాడుతూ.. కాంబాకం సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ. 21.66కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ప్రజలంతా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇచ్చి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. అనంతరం కాంబాకంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, దేవాంగ సంక్షేమ సంఘం డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాల సుబ్రమణ్యం రెడ్డి, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు సుబ్రమణ్యం, సర్పంచ్ దీప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం మళ్లీ జగనన్నే రావాలి

బుచ్చినాయుడుకండ్రిగ: కులమతాలు, ప్రాంతాలు, పార్టీలకతీతంగా అభివృద్ధి జరగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అరణివిద్యానాథరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని కాటూరు గ్రామ సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. పథకాల వివరాలను తెలిపే బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బాబురెడ్డి, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎంపీడీఓ నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం

ఏర్పేడు: పేదల సంక్షేమమే అజెండాగా సుపరిపాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కందాడులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం జరిగింది. ముందు జెండా ఆవిష్కరణ చేసి, వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వివరాలు తెలిపే బోర్డును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి బాటలో ఉన్నాయని చెప్పారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలపై చేకూరిన లబ్ధిని గ్రామస్తులకు వివరించి కరపత్రాలు అందజేశారు. అనంతరం రాత్రి పల్లె నిద్ర చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు తిరుమలయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సర్పంచ్ శ్రీదేవి, మాజీ సర్పంచ్ వీరరాఘవరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, ,సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్, నాయకులు పారి నాగరాజు, భాస్కర్, వెంకటసుబ్బయ్య, పరంధామరెడ్డి, రాంబత్తెయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ప్రగతి జగనన్నతోనే సాధ్యం

కేవీబీపురం: పేద ప్రజలు ఆర్థిక ప్రగతి ముఖ్యమంత్రి జగనన్న పాలనలోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గవర్లకృష్ణయ్య పేర్కొన్నారు. మండలంలోని కళత్తూరు సచివాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలు ఆర్థిక ప్రగతి సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని జగనన్న అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు చిత్తశుద్ధితో పనిచేస్తున్న జగనన్నను మరొక సారి ముఖ్యమంత్రిని చేసుకుంటే భావి తరాలకు కచ్చితమైన భరోసా కలుగుతుందని ఆయన తెలిపారు. పథకాల లబ్ధిని వివరించే బోర్డును ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి పథకాల ద్వారా చేకూరుతున్న లబ్ధిని వివరించారు. నాయకులు నందకుమార్, ఎంపీటీసీ మూర్తిసుబ్బయ్య, దశరథరామిరెడ్డి, పట్టాభిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మురళి, అరుల్, హరిబాబు, డేవిడ్, మణి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే జగనన్న లక్ష్యం

సత్యవేడు: పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె. సుశీల్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇరుగుళం సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం సర్పంచ్ శేఖర్ అధ్యక్షతన జరిగింది. అంతకుముందు జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు, వర్గాలకు, కులాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. సచివాలయ పరిధిలో 18.60 కోట్లు ప్రజా సంక్షేమ, అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీఓ కే.చంద్రశేఖర్, ఈఓపీఆర్డీ ముని రవికుమార్, ఎంపీటీసీ కే. శెల్వి, రమణ, శ్రీధర్, ముని చంద్రారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, శశికిరణ్, సచివాలయ కార్యదర్శి యు. ప్రకాష్, ఏపీఎం స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే అన్ని రంగాలు అభివృద్ధిని సాధించాయని వైఎస్సార్‌సీపీ శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం ఎంపేడు పంచాయతీలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పథకాల ద్వారా రాష్ట్రంలో పేదలందరికీ లబ్ధి చేకూరిందన్నారు. గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు చంద్రశేఖర్ నాయుడు, మురళి, కొండయ్య, కలివేలయ్య, గురునాథం, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఏర్పేడు: పార్టీ జెండా ఆవిష్కరణలో నాయకులు


కేవీబీపురం: ఇంటింటి ప్రచారంలో నాయకులు


సత్యవేడు: జెండా ఆవిష్కరణలో ప్రజాప్రతినిధులు, నాయకులు


తొట్టంబేడు: కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

వైభవంగా ప్రదోష నంది సేవ


ఆలయంలో నందిపై శివపార్వతుల ఊరేగింపు


ఆకాశ దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రదోష నందిసేవ నిర్వహించారు. ముందుగా శ్రీస్వామి, అమ్మవార్లకు పలు రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. చిన్ననందిపై ఉత్సవమూర్తులను అధిష్ఠింపజేసి ఆలయ ప్రాకారంలో మేళ తాళాల నడుమ ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆగమోక్తంగా ఆకాశదీపం

ఆలయంలో శుక్రవారం ఆగమోక్తంగా ఆకాదీపం వెలిగించారు. కార్తీక మాసం నేపథ్యంలో ఊంజల్ మండపం వద్ద స్తూపానికి దీపాన్ని వెలిగించి ఆకాశ దీపంగా ఎగుర వేశారు. ఆలయ కమిటీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.

తెప్పపై శ్రీనివాసుని కటాక్షం


తెప్పపై ఉభయదేవేరులతో కల్యాణ వెంకన్న

నారాయణవనం: మండల కేంద్రంలో టీటీడీ అనుబంధ శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ కార్తీక తెప్పోత్సవాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం పద్మసరస్సులో తెప్పపై శ్రీదేవి, భూదేవి సమేతంగా కల్యాణ వేంకటేశ్వర స్వామి విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఉదయం సుప్రభాత సేవతో నిత్యపూజా కైంకర్యాలను పూర్తి చేశారు. 7 గంటలకు కల్యాణ వెంకన్న, 8 గంటలకు పద్మావతీ అమ్మవారి మూలవిరాట్‌లకు శుక్రవార అభిషేకాలను నిర్వహించారు. 9 గంటలకు ఉభయ నాంచారుల సమేతంగా కల్యాణ వెంకన్న ఉత్సవమూర్తులకు కల్యాణ మండపంలో ఏకాంతంగా స్నపన తిరుమంజనం నిర్వహించి, ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చిపై కొలువుదీర్చారు. మేళ తాళాలు, భక్తుల కోలాట ప్రదర్శనల నడుమ ఊరేగింపుగా పద్మసరస్సు వేంచేపు చేశారు. అక్కడ ప్రత్యేక పూజల అనంతరం విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన తెప్పపై అధిష్ఠింపజేశారు. ఐదు ప్రదక్షిణలు స్వామివారు జలవిహారం చేస్తూ భక్తులను కటాక్షించారు. ఇన్‌చార్జి డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో పార్థసారథి, అధికారి నాగరాజు, భద్రతా జమేదా ర్ రాజశేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి తెప్పపై జలవిహారం చేస్తారని అర్చకులు శ్రీధరభట్టాచార్య తెలిపారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి అమానుషం

శ్రీకాళహస్తి: పచ్చికాపలం వద్ద శుక్రవారం ఆర్టీసీ డ్రైవర్‌పై జరిగిన దాడి అమానుషమని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి అన్నారు. దాడిని నిరసిస్తూ శుక్రవారం ఆర్టీసీ బస్టాండు వద్ద ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షించాలన్నారు. రాధాకృష్ణ, జనమాల గురవయ్య, రవి, చంద్రశేఖర్ రెడ్డి, శివకుమార్, మణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన కేంద్ర అదనపు కార్యదర్శి


బాలమురుగన్‌కు స్వాగతం పలుకుతున్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి

సత్యవేడు: కేంద్ర వాణిజ్యం, పరిశ్రమ ప్రమోషన్ మంత్రిత్వశాఖ(డీపీఐఐటీ) అదనపు కార్యదర్శి డి.బాలమురుగన్ శ్రీసిటీని శుక్రవారం సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ప్రత్యేకతలను ఆయనకు వివరించారు. చర్చల అనంతరం పారిశ్రామిక పరిసరాలను ఆయన సందర్శించారు. శ్రీసిటీలో అద్భుతమైన మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణం ఉందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సామాజిక ఆర్థిక పురోగతిని ప్రోత్సహిస్తూ, పర్యావరణ ప్రమాణాలను పాటిస్తూ సుస్థిరత లక్ష్యంగా శ్రీసిటీ ప్రగతి సాధిస్తోందని ఆయన కితాబిచ్చారు. ఆయన సూచనలు శ్రీసిటీ అభివృద్ధికి ప్రయోజనకరమని రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం


మాట్లాడుతున్న వైద్యాధికారి దివాకర్

బుచ్చినాయుడుకండ్రిగ: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి దివాకర్ తెలిపారు. గురువారం పెద్దపాలేడు గ్రామంలో సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల్లో కలుషిత నీటి ద్వారా వచ్చే వ్యాధులు, దోమల ద్వారా వచ్చే వ్యాధులు ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. సీహెచ్‌ఓ వెంకటేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పంబలో అయ్యప్ప భక్తుడు మృతి


భాస్కర్ (ఫైల్)

ఏర్పేడు: శబరిమల శ్రీఅయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లిన మండలంలోని కందాడు ఎస్సీ కాలనీకి చెందిన బోనాసి భాస్కర్(47) కేరళ రాష్ట్రం పంబ వద్ద గుండె పోటుతో మృతి చెందారు. సహచర అయ్యప్ప స్వామి భక్తుల కథనం మేరకు.. కందాడు ఎస్సీ కాలనీకి చెందిన భాస్కర్ అయ్యప్ప మాల ధరించి ఈ నెల 18న మరో 30 మంది బృందంతో కలిసి అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు బస్సులో శబరిమలకు బయలు దేరాడు. వివిధ పుణ్యక్షేత్రాలను దర్శించుకుని గురువారం రాత్రి పంబానది వద్దకు చేరుకున్నాడు. అక్కడ స్నానం చేసి శబరిమలలోని స్వామి సన్నిధానానికి కాలినడకన వెళుతుండగా మార్గమధ్యంలో గుండె పోటు రావడంతో అక్కడే కుప్పకూలి మృతిచెందాడు. సహచర భక్తులు గుర్తించి శబరిమల నుంచి ఓ ప్రైవేట్ వాహనంలో మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మృతుని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

టెన్నిస్ జాతీయ పోటీలకు విక్రమ్ విద్యార్థి


విద్యార్థిని అభినందిస్తున్న అధ్యాపకులు

శ్రీకాళహస్తి: లాన్‌టెన్నిస్ జాతీయ స్థాయి పోటీలకు పట్టణంలోని విక్రమ్ జూనియర్ కళాశాల విద్యార్థి బి.కరుణకుమార్ ఎంపికయ్యాడు. ఈనెల 19 నుంచి కాకినాడలో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2023–24 అండర్ –17 పోటీల్లో కరుణకుమార్ ప్రతిభ చూపి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విద్యార్థిని శుక్రవారం పట్టణంలోని కళాశాలలో డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, కరస్పాండెంట్ మునిలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు.

ఏఐటీయూసీ సభల కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: పట్టణంలో డిసెంబరు 17, 18, 19 తేదీల్లో జరుగనున్న ఏఐటీయూసీ తిరుపతి జిల్లా మహాసభల కరపత్రాలను ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక కేంద్రం, పోరాటాల గడ్డ శ్రీకాళహస్తిలో ఏఐటీయూసీ జిల్లా ప్రథమ మహాసభలు నిర్వహించనుండడం శుభపరిణామమన్నారు. జిల్లాలోని యావత్ కార్మికవర్గం, నాయకులు హాజరై మహాసభలను జయప్రదం చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, వైఎస్ మణి, రవి, శివకుమార్,చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి విమర్శలు చేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

నాగలాపురం: ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి అందుతోందని, టీడీపీ, జనసేన నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం హితవు పలికారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన జరుగుతోందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు బురదజల్లె ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. సత్యవేడు నియోజక వర్గంలో సీఎం జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులను టీడీపీ, జనసేన నాయకులు ప్రత్యక్షంగా చూసి విమర్శలు చేయాలని తెలిపారు. కులాలు, మతాలు, పార్టీలకతీతంగా జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి నవరత్నాలు పథకాల ద్వారా రూ. లక్షల్లో లబ్ధి చేకూరిందన్నారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు, రైతు సంఘం అధ్యక్షుడు చిన్నదొరై, ఎంపీపీ సింధూ శ్యామ్, వైస్‌ఎంపీ కుమారి, జీసీఎస్ కన్వీనర్ మోహన్ మొదలియార్, నాయకులు జాయిస్ ధానవేలు, చేశన్, ఈశ్వర్, సురేష్, కులశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆడుదాం.. ఆంధ్రాకు సన్నద్ధం కావాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

బుచ్చినాయుడుకండ్రిగ: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం..ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ నరసింహరావు తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆడుదాం..ఆంధ్రాపై ఆయన వలంటీర్లు, సచివాలయాల సిబ్బంది, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం..ఆంధ్రా కార్యక్రమాన్ని 43 రోజుల పాటు 5 స్థాయిల్లో 2.99 మ్యాచ్‌లతో నిర్వహించనున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఈ నెల 27న సచివాలయాల్లో ప్రారంభం కానుందని పేర్కొన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలను డిసెంబరు 15 నుంచి నిర్వహిస్తామని, 15 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ పోటీల్లో పాల్గొనవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈఓపీఆర్‌డీ రాజశేఖర్, పీడీలు మస్తాన్, కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనాలు త్వరితగతిన నిర్మించండి


మాట్లాడుతున్న కోఆర్డినేటర్ రామచంద్రారెడ్డి

సత్యవేడు: వరదయ్యపాలెం, బుచ్చినాయుడుకండ్రిగ, సత్యవేడు మండలాలకు మంజూరైన అంగన్‌వాడీ కేంద్రాల నూతన భవనాలను త్వరిత గతిన పూర్తి చేయాలని నాడు–నేడు జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఎంపీడీఓ కార్యాలయంలో మూడు మండలాల అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఎంఈఓలు, అంగన్‌వాడీ కార్యకర్తలతో భవన నిర్మాణాలు –నిధులు నిర్వహణపై అవగాహన సమావేశం జరిగింది. టెక్నికల్ ఆఫీసర్ రాజేష్ నిధులు నిర్వహణపై అవగాహన కల్పించారు. సీడీపీఓ దేవకుమారి, ఎంఈఓ కే.రవి, ఎంఈఓ–2 ఉషా, సూపర్‌వైజర్లు చెంచులక్ష్మి, శిల్ప, యమున తదితరులు పాల్గొన్నారు.